

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 23 | మే | 2025 | పేజీలు : 18




# అకాల వర్షం.. తడిసిన ధాన్యం

అన్నదాతల అష్ట కష్టాలు

కొనుగోలు కేంద్రాల్లోనే మొలకెత్తుతున్న దుస్థితి

కోత్రీలు లేకుండా కొనుగోలు చేయాలని రైతుల వేడుకోలు

4 లో

పుష్కర స్నానాలకు వెళుతూ...

# తిరిగిరాని లోకాలకు

భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఎదురెదురుగా ఢీకొన్న ఆటో,కారు ఇద్దరి మృతి

8 మందికి తీవ్ర గాయాలు

ముగ్గురి పరిస్థితి విషమం

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలింపు

పుష్కరాలకు వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురైన కుటుంబం

కుమ్మరపల్లిలో విషాదం

2 లో



# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది



1300 రైల్వే స్టేషన్లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టాం

రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకు వస్తున్నాం

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అమృత్ భారత్ పథకంలో వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి

కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునికరణ లో భాగంగా 25 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి

కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

రాష్ట్రంలో మూడు రైల్వే స్టేషన్లను ప్రారంభిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, మే 22, మేజర్ న్యూస్:భారతీయ రైల్వే ప్రయాణ ప్రమాణాలలో సరికొత్త అధ్యాయానికి నాంది అని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు

మిగతా 2లో..

# పుష్కర స్నానాలకు తగ్గని భక్తుల రద్దీ

వివిధ రాష్ట్రాల నుండి తరలివస్తున్న భక్తులు

వర్షంలోనూ పుణ్యస్నానాలు ప్రత్యేక పూజలు

కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ దంపతులు

నవరత్న హారతిలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 22 మేజర్ న్యూస్:సరస్వతి పుష్కరాల్లో 8వ రోజు భక్తుల రద్దీ కొనసాగుతోంది సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల్లో భాగంగా గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ దంపతులుకాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. నవరత్న హారతిలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. తెల్లవారుజాము నుండే భక్తులు పెద్ద ఎత్తున మన రాష్ట్రం నుండే

మిగతా 8లో..



3లో..

మరో నాలుగు రోజులు సమన్వయంతో పని చేయండి

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడండి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

పుష్కర ఏర్పాట్లపై సంతృప్తి

అధికారులకు అభినందనలు

# భారతీయ రైల్వేలో సరికొత్త అధ్యాయానికి నాంది



**ఆధునికరించిన వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా వరంగల్ రైల్వేస్టేషన్ల ప్రారంభం**





మొదటి పేజీ తరువాయి..

శ్రీనివాస వర్మ అన్నారు. గురువారందేశ వ్యాప్తంగా ఆధునికరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజస్థాన్ లోని బికినీర్ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి వర్మ శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ పార్టీలకతీతంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన తో అమృత్ భారత్ పథకంలో వరంగల్ స్టేషన్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు.భారత ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుంచి ఇతర దేశాలతో పోటీపడే విధంగా పెద్ద ఎత్తున అమృత్ భారత్ స్కీం ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో బుల్లెట్ రైలు కూడా తీసుకురావడానికి భారత్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 2014 కంటే ముందు రైల్వేల నిర్మాణం చూసినట్లయితే ప్రస్తుతం 5300 కోట్లు కేటాయించి రైల్వేలను ఆధునీకరించామని అందుకు ప్రతి ఒక్కరూ అభినందించదగిన విషయమని అన్నారు. భారత దేశంలోని 1300 రైల్వే స్టేషన్ లను లక్ష కోట్లతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లు ఉన్నాయని ప్రస్తుతం మూడు రైల్వేస్టేషన్ లో ప్రారంభించుటకు శ్రీకారం చుట్టిందని మిగతా రైల్వే స్టేషన్లను త్వరలో ప్రారంభించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ లో భాగంగా పాతిక కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాజీపేట లో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశామని, వరంగల్ లో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని,అత్యధిక హంగులతో రానున్న 30 సంవత్సరాల లో రైల్వేలను ఆధునికరించే విధానంలో వృద్ధులకు వికలాంగులకు టాయిలెట్స్ వెయిటింగ్ రూమ్స్ ఎస్కులేటర్స్ తదితర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఏర్పాటు చేయుటకు అమృత్ భారత్ స్కీమ్ లో ఉన్న నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మూడు రైల్వే స్టేషన్లను ఆధునికీకరించడం జరిగిందన్నారు. అందులో వరంగల్ రైల్వే స్టేషన్ ఉందన్నారు. రాష్ట్రం లోని మూడు రైల్వే స్టేషన్ లను ప్రారంభిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే హైదరాబాద్ ఎలా అయితే అభివృద్ధి చెందిందో ఆ విధంగానే వరంగల్ నగరం కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు. వరంగల్ చాలా ముఖ్యమైన నగరమని అన్నారు. ప్రధానంగా ఉత్తర భారత దేశానికి, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ పాయింట్ అని, డివిజన్ గా ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు.హైదరాబాద్ మెట్రో రైల్ మొదటి దశలో కొంత భాగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రెండవ దశలో 76 కిలోమీటర్ల విస్తరణను 24500 కోట్లతో ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు త్వరగా ఆమోదించాలని అయిన కోరారు. మహానగరానికి రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసుకుంటున్నామని దానికి సమాంతరంగా రైల్వే లైన్ ను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి కోరారు..వికారాబాద్–కృష్ణా రైల్వే లైన్, కల్వకుర్తి మాచర్ల , డోర్నకల్ గద్వాల్ కొత్త రైల్వే రైల్వే లైన్ల తోపాటు హైదరాబాద్ మహానగరానికి మెట్రో రైలు, ఆర్ ఆర్ ఆర్ కు సమాంతరంగా రైల్వే లైన్లు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుకొంటు,దీనికి తోడుగా ఇంకను నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 37 రైల్వే స్టేషన్లను త్వరలో పూర్తి చేసి త్వరలో అందుబాటులో తీసుకొస్తున్నందుకు ప్రధానమంత్రి మోడీ కు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. శాసన మండలి ఉప సభాపతి బండ ప్రకాష్ మాట్లాడుతూ భారత్ స్టేషన్ పథకం కింద 25.41 కోట్ల రూపాయల వ్యయంతో తక్కువ కాలంలో కాకతీయ కళా వైభవం ఉట్టిపడేలా తీర్చిదిద్దిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా వర్చువల్ విధానంలో ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లకు మాత్రమే పునరుద్ధరణ చేయడం జరిగిందని, మిగిలినవన్నీ స్టేషన్లలో అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని కోరారు. వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద ఉన్న గుడ్ షెడ్ ను విస్తరించాలని దీనితో పాటుగా కాజిపేట్ రైల్వే స్టేషన్ లో కూడా వుడ్ షీట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని కోరారు. పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అన్ని రాష్ట్రాల్లో సమపాళ్లలో అభివృద్ధి జరుగుతుందన్నారు. 425 కోట్ల రూపాయల వ్యయంతో చర్లపల్లి టర్నల్ ను అత్యాధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాకతీయుల కళలు ప్రతిబింబించేలా వరంగల్ రైల్వే స్టేషన్ నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు . అమృత్ భారత్ పథకం కింద ఖాజీపేట రైల్వే స్టేషన్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, త్వరలో ప్రారంభించు కుంటామన్నారు. కాజిపేట్ రైల్వే డివిజన్, ఆర్ ఓ బి ఏర్పాటు చేయాలని, రైల్వే శాఖ ద్వారా కాజిపేట బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ మాట్లాడుతూ అమృత్ భారత్ స్కీమ్ కింద దేశవ్యాప్తంగా పునరుద్ధరణ చేసిన 103 రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాలు , సకల సౌకర్యాలు కల్పించి ప్రధానమంత్రి చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకొని దేశానికి అంకితం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పథకం కింద 40 రైల్వేస్టేషన్ లో పునరుద్ధరణ చేసి అందులో పూర్తయిన మూడు స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు.శాసన మండలి సభ్యులు బసవరాజు సారయ్య మాట్లాడుతూ రైల్వే స్టేషన్ లో విమానాశ్రయం తరహాలో ప్రయాణికులకు అత్యాధునిక వసతులు కల్పించారని, కాకతీయ కళలు, గ్రామీణ ప్రాంతాలకు అద్దం పట్టేలా నిర్మించారన్నారు. అనంతరం అమృత్ భారత్ అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రుల చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో పాటు రైల్వే అధికారులు పాల్గొన్నారు

# పుష్కర స్నానాలకు వెళుతూ... తిరిగిరాని లోకాలకు





భూపాలపల్లి సూర్య ప్రతినిధి/చిట్యాల, మే 22 మేజర్ న్యూస్: కాళేశ్వరం పుష్కర స్నానాలకు వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కానరాని లోకాలకు వెళ్లారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది గాయపడగా అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. సరస్వతి పుష్కరాలకు కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో ఆనందంగా వెళ్తుండగా విధి వక్రీకరించింది. భూపాలపల్లి జిల్లా కమలాపూర్ మేడిపల్లి అటవీ ప్రాంతంలో గురువారం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు, ఆటో ఎదురెదురుగా ఢీకొనగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా ఎనిమిది మంది గాయపడ్డారు. గ్రామస్థులుకథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. చిట్యాల మండలంలోని నైన్ పాక శివారు కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన గుంటుక సమ్మయ్య కుటుంబ సభ్యులు కాలేశ్వరం సరస్వతి పుష్కరాలకు నైన్ పాక గ్రామానికి చెందిన ఆటోలో గురువారం బయలుదేరారు. కుటుంబ సభ్యులతో సంతోషంగా దైవదర్శనం చేసిన అనంతరం పుష్కరాలకు వెళ్లాలన్న వారి ఆలోచన ఆదిలోనే రోడ్డు ప్రమాద రూపంలో బలి తీసుకుంది. హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం కారులో కాళేశ్వరం నుంచి తిరిగి వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు ఆటో ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కుమ్మరపల్లి గ్రా మానికి చెందిన పాల రజిత(32), శ్రీరాముల విష్ణు(21), అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఎం డి అజిత్, గుంటుకు నరసింహ, గుంటుకు సరోజన, శ్రీరాముల వివన్, గుంటుకు సంధ్య, శ్రీరాముల శోభ లతో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు.కాళ్లకు చేతులు తలలకు తీవ్ర గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో భూపాలపల్లి లోని జిల్లా ప్రధాన ఆసుపత్రికి తర లించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ ఆధ్వర్యంలో వైద్య బృందం వారికి చికిత్స అందించారు.వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండగా ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. గాయపడ్డ మరో ఐదుగురు జిల్లా ప్రధాన ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ఘటన స్థలంలో క్షతగాత్రుల రోదనలు మిన్నంటాయి. కారు కొద్ది దూరం వెళ్లి బోల్తాపడగా ఆటో నుజ్జు నుజ్జయింది. సకాలంలో క్షతగాత్రులను భూపాలపల్లి ఆస్పత్రికి తరలించడం వల్ల కొందరికి ప్రాణాపాయం తప్పింది.కాళేశ్వరం పుష్కరాలకు వెళుతూ ఆటో ప్రమాదంలో ఒకే కుటుంబంలోని ఇద్దరు మృతి చెందడంతో కుమ్మరి పల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.











# కాషాయమయమైన పంచముఖ హనుమాన్ ఆలయం

### మాల విరమణ కోసం బారులు తీరిన హనుమాన్ దీక్షాపరులు

### భక్తులతో కిక్కిరిసిన పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం

### అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే రేవూరి

### వైభవంగా హనుమాన్ జయంతి



గీసుగొండ మే 23 మేజర్ న్యూస్ (సూర్య): జై శ్రీరామ్... జై హనుమాన్.. నామస్మరణతో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం మార్మోగింది. వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొనయమాకుల గ్రామం వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. జయంతి సందర్భంగా గురువారం తెల్లవారుజాము నుంచే భక్తుల రాక మొదలైంది. ఆంజనేయస్వామికి అభిషేకాలు,ఆకు పూజలు నిర్వహించారు.సామూహికంగా హనుమాన్ చాలీసా పఠనం చేశారు.మాల విరమణ కోసం హనుమాన్ దీక్షాపరులు ఉదయం నుండే బారులు తీరారు.ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లపూడి అయ్యప్ప శర్మ హనుమాన్ దీక్షా పరులకు మాల విరమణ చేశారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు



చేశారు.దీక్షాపరులు కుటుంబ సభ్యులతో ఆలయంకు వచ్చి పూజలు చేశారు. హనుమాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ ధర్మకర్తలు సీతా ఆనంద్ సా బ్రదర్స్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని పలు గ్రామాలలో ఆంజనే యస్వామి దేవాలయాలు,రామాలయాలలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.హనుమాన్ జయంతి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.హనుమాన్ దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.





## హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో మహా అన్నదానం



వెంకటాపురంనూగూరు మే 22 సూర్య మెజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వీరాంజనేయ స్వామి వారి పాలాభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు స్వామివారి ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్, గౌరీ దంపతులు మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి, జల్లిగంపల కళాధర్, నాయుడు , ఆలయ కమిటీ కమిటీ సభ్యులు సనుగొండ పోతురాజు, బొల్లె సారయ్య, అంగాల రమేష్, డర్ర మల్లికార్జున్, రానెబోయిన నాగేంద్రబాబు, బద్ది రాంబాబు, బొగట కళ్యాణ్, గగ్గూరి కిట్టు, అంగాల సారయ్య,గారపు వెంకటేశ్వర్లు, రవిచంద్రమూర్తి, కిరణ్ ,మహేష్, నరసింహులు, వెంకటేష్, ఆదినారాయణ, మల్లయ్య, సూర్యం భక్తులు పాల్గొన్నారు.

## మరో నాలుగు రోజులు సమన్వయంతో పని చేయండి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 22 మేజర్ న్యూస్: మరో నాలుగు రోజులు కష్టపడి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ అన్నారు. సరస్వతి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.8 రోజుల పాటు వైభవంగా కొనసాగిన సరస్వతి పుష్కరాలు రానున్న నాలుగు రోజుల పాటు మరింత విజయ వంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గురువారం ఈఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఈఓ మహేష్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో శైలజా రామయ్యార్ మాట్లాడుతూ, గత 7 రోజుల కాలంలో జరిగిన పుష్కరాల నిర్వహణ పట్ల అధికారులను అభినందించారు. వచ్చే నాలుగు రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో ముందస్తుగా అన్ని విభాగాలతో సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రత, వైద్యం, రవాణా, తాగునీటి, పారిశుధ్యం, వర్షాలు వల్ల విద్యుత్ సమస్యలు, జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్కరాల నిర్వహణకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా వివరించారు. అవసరమైన చోట అదనపు అధికారులు, సిబ్బంది, మెడికల్ టీమ్స్ మోహరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# కమ్యూనిటీ మీడియేషన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ

వరంగల్ లీగల్ మే 22 మేజర్ న్యూస్( సూర్య): శిక్షణ పొందిన కమ్యూనిటీ మధ్యవర్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ అన్నారు. వరంగల్లోని దయానంద్ కాలనీ, శంభునిపేట లోని పోతన గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ప్రధాన న్యాయమూర్తి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య గాని, ఇద్దరు వ్యక్తుల మధ్య గాని వచ్చే వివిధ రకాల తగాదాలను కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయ రంగానికి సంబంధించిన సంస్థలు కాకుండా కమ్యూనిటీ మీడియేటర్లతో వివాదాలను పరిష్కరించడానికి గల కారణాన్ని న్యాయమూర్తి వివరించారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో న్యాయమూర్తులు ఉండరని, ఒకవేళ అక్కడ వివాదం పరిష్కారం కానట్లయితే తిరిగి వివాదం కోర్టుకి వచ్చినప్పుడు కమ్యూనిటీ మీడియేటర్ల ముందు సదరు వ్యక్తులు మాట్లాడిన అంశాలు కోర్టుకు తెలియదు, కాబట్టి నిష్పాక్షికమైన తీర్పు వెలువరించటానికి అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల వివాదంలో ఉన్న వ్యక్తులు కమ్యూనిటీ






మీడియేషన్ వ్యవస్థలను నిర్భయంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మీడియేషన్ విధానంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు ,ఆయా కమ్యూనిటీలకు సంబంధించిన పెద్దవారై ఉంటారు కాబట్టి వారి అనుభవంతో వివాదాలను పరిష్కరిస్తారని ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఈ విధంగా కమ్యూనిటీ మీడియేషన్ లో పరిష్కారమైన వివాదాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లోక్ అదాలత్ అవార్డు జారీ చేయిస్తామన్నారు. ఈ అవార్డుకి అప్పీలు ఉండదని ఇది అంతిమమైన తీర్పు అని తెలిపారు. కమ్యూనిటీ మీడియేషన్ లో వివాదాన్ని తీసుకురావడానికి కానీ, పరిష్కరించుకోవటానికి కానీ ,ఎటువంటి ఖర్చు ఉండదని, సేవలు అన్ని ఉచితమేనని న్యాయమూర్తి తెలిపారు. వివాదంలో ఉన్న ఇరుపక్షాల వారితో సహృద్భావ వాతావరణంలో మాట్లాడి, వారి అంగీకారంతోనే రాజీకి ప్రయత్నిస్తారని అన్నారు. ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో సేవలు అందించిన మధ్యవర్తులను కోర్టులలో సాక్షానికి పిలవరాదని, మధ్యవర్తిత్వానికి సంబంధించిన అంశాలు గోప్యంగా ఉంచబడతాయని ఆమె భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.సాయికుమార్, ఆయా ప్రాంతాల కమ్యూనిటీ మీడియేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ 18004253424 కు కాల్ చేయండి

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మే 22 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ధాన్యం కోనుగొలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు, ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్ 18004253424 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ, రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం



మల్హార్, మే 22 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలో బుధ, గురువారం కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రమైన తాడిచర్ల, మల్లారం, కొయ్యూరు, కొండంపేట రుద్రారం, ఎడ్లపల్లిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది లారీల, హమాలీల కొరతతో వేగవంతంగా కాంటాలు పెట్టక కొనుగోళ్లు మందకొడిగా సాగడంతో కేంద్రాల్లో వరి ధాన్యపు రాశులు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి. గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షం రైతులకు కన్నీటినే మిగిల్చింది. కళ్లాళ్ళోని వరి ధాన్యం వరదకు కొట్టుకు పోయింది. వడ్ల రాశుల మీద పరదాలు కప్పిన కూడా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ఓ వైపు వాతావరణ శాఖ అకాల వర్షాలు ఉన్నట్టు సమాచారం తెలుపుతున్న ప్రభుత్వ అధికారులు, నిర్వాహకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటు రైతన్నలు కొనుగోలు నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురస్తాయని తెలియజేసిన తక్షణ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం, వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు విఫలం అయ్యారని రైతులు విమర్శిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షానికి తడిసి పోవడంతో రైతులు కన్నీరు పెడుతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర వస్తుందని ఆశపడితే ధాన్యం అమ్మడానికి అష్ట కష్టాలు పడుతున్నామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం అమ్మేందుకు నెల రోజులకు పైగా వేచి చూడాల్సి దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ఎలాంటి కొర్రీలు లేకుండా తడిసి మొలకెత్తిన ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.





# వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### జిల్లాలో పంట సాగుకు సరిపడా బ్రాండ్ విత్తనాలు

### నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలి

### కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 22, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని, వారిని మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని ₹జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ₹అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వానాకాలం పంట గురించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం సాగిస్తుంటారన్నారు. వానాకాలం పంట కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని పేర్కొన్నారు. జిల్లాలో పోలీసు శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశామని, వారందరూ సమన్వయంతో పని చేయాలని, విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నకిలీ, కల్తీ విత్తనాల సరఫరా జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామ స్థాయిలో రైతులకు నాణ్యమైన విత్తనాల కొనుగోలుపై రైతు వేదికల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఎంఏఓలు, ఏఈఓలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలు విక్రయిస్తే దుకాణాల యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలో ఎటువంటి కల్తీ విత్తనాల విక్రయాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. డీలర్లందరూ విత్తన చట్టానికి లోబడి, నిబంధనలను అనుసరిస్తూ వ్యాపారం నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాల విక్రయాలు చేయరాదని తెలిపారు. ప్రతి రోజు స్టాక్ బోర్డును తప్పని సరిగా ప్రదర్శించాలని, ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ లలో రైతుల కొనుగోళ్ల పూర్తి వివరాలను క్షుణ్ణంగా, విధిగా నమోదు చేయాలని తెలిపారు. సీడ్ డీలర్లు సైతం సీడ్ సర్టిఫికేషన్ ఉన్న విత్తనాలను మాత్రమే కొనాలని, ఎటువంటి అలసత్వం తగదని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి ఎరువులు, విత్తనాలు, పురుగు మందులకు దుకాణాదారులు తప్పనిసరిగా రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు.కాల పరిమితి అయిపోయిన పురుగు మందుల అమ్మకాలు చేసినా, పీసీలు లైసెన్స్ లో పొందుపరచకుండా స్టాక్ అమ్మినా, రైతులకు రసీదులు ఇవ్వకపోయినా దుకాణాదారులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోయినా, లేబుల్స్ సరిగా లేకుండా అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా దుకాణాదారుల యజమానులకు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ సప్లై యాక్ట్ – 1951, క్రిమిసంహారక చట్టం – 1968 ప్రకారం.. రూ. 10,000 నుంచి రూ. 50,000 వరకు జరిమానా, ఒక నెల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.అంతకుముందు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై డీలర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం పలువురు డీలర్లకు డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసుల ఇన్పుట్ జ్ఞాపికలతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఏఓ రామారావు నాయక్, ఘనపూర్ (స్టేషన్), వర్ధన్నపేట ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, డీపీడీ విజయ శ్రీ, ఏడిఏలు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఎస్ఐలు, సీఐలు, విత్తనాల అసోసియేషన్ ప్రెసిడెంట్ పజ్జూరి గోపయ్య, విత్తన, ఎరువుల డీలర్లు, పురుగు మందుల దుకాణాదారుల యజమానులు, సంబంధిత శాఖ అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.



# భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు గొప్పవి

### విద్యతోనే ఉన్నత విలువలు

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య):విద్య మాత్రమే జీవితాల్లో వెలుగులను తెస్తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జీవితమంతా దళితుల అభివృద్ధికి కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా నేడు భాగ్యరెడ్డి వర్మ జయంతిని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక మార్పు కోసం చాలా మంది గొప్ప నాయకులు కృషి చేయడం జరిగిందని అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకుఇ సంబంధించిన చాలా మంది నాయకులకు గుర్తింపు రాలేదని వాళ్ళల్లో భాగ్యరెడ్డి వర్మ గారు ఉన్నారని దలితులపట్ల వివక్ష వీడాలని దానికి విద్యమాత్రమే మార్పు తీసుకోస్తుందనే సంకల్పం తో 1910నుండి 1930 సంవత్సరాల మధ్యలో ఎన్నో స్కూళ్ళు ను వారు నెలకొల్పి ప్రారభించడం జరిగిందని, మూఢ నమ్మకాలను తగ్గించాలనే ఉద్దేశ్యం తో సొంతంగా ఒక సామాజిక సంస్థను నెలకొల్పి ప్రజల్లో చైతన్యానికి నాంది పలికారని ఎటువంటి విద్యాప్రమాణాలు లేని ఆ కాలంలోనే వారు వీటన్నిటి మీద పోరాటం చేయడం జరిగిందని కావున ఇటువంటి మహోన్నత వ్యక్తులను స్మరించుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొంది కృషి చేయాలని అన్నారు. గురుకులాలలో పిల్లలను గొప్పగా తీర్చిదిద్దవచ్చు అని వాటి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని అని చెప్పిన మొదటి వ్యక్తి నూకల రాంచంద్ర రెడ్డి అని అన్నారు.ఇటువంటి మహనీయులను తెలంగాణ ఏర్పడిన తరువాత వారి సేవలను గుర్తుకు చేసుకుని వారి ఆశయాలు నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని అధికారులు, ఉద్యోగులు వారు చేసిన కృషి, వారి ఆశయాలను ప్రేరణ పొంది వారు చూపిన మార్గం లో నడిచే ప్రయత్నం చేసి అందులో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తూ భాగ్యరెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఇటువంటి గొప్ప నాయకుల చరిత్ర తెలుసుకుంటూ వారు చూపిన మార్గంలో నడిచినపుడే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిఎం.నరసింహస్వామి,జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల

### వెరిఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22,మేజర్ న్యూస్ (సూర్య):ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెఫికేషన్ పారదర్శంకగా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె.వీరబ్రహ్మాచారి, జడ్పీ సీఈవో పురుషోత్తం సంబధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు మూడు రోజులగా జిల్లాలో వాతావరణ మార్పుల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్యస్థానంలోనే ఉండాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం వచ్చే రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, ముందస్తు ప్రణాళిక ప్రకారం మండల కేంద్రం, గ్రామ స్థాయిలో ఎలాంటి పరిస్థితలైనా ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది సిద్ధంగా ఉండన్నారు.జిల్లాలో గత ఏడాది కంటే నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ఇప్పటికే 90శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, మిగిలిన కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోళ్లు చేసి రవాణా వేగంగా పూర్తి



చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు,జిల్లా స్థాయి అధికారులను ధాన్యం కొనుగోళ్లు, రవాణాపై ప్రత్యేకంగా నియమించి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుని జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేయాలని, గ్రామ, మున్సిపల్ పరిధిలలో పక్కా సమాచారం సేకరించాలని అర్హులైన వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనుల్లో భాగంగా జిల్లాలో (41) నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సెగ్రిజేషన్ షేడ్స్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ ల నిర్మాణం కోసం స్థలాలను గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, హౌజింగ్ పిడి రాజయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ దామోదర్ రెడ్డి, ఏంపిడిఓలు, తహసిల్దార్లు, తదితరులు ఉన్నారు.

# 4 కేజీవీబీలలో కిచెన్ గార్డెన్ ల ఏర్పాటు

### ముందుకు వచ్చిన నిర్మాణ సంస్థ

### అభినందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మే 22, మేజర్ న్యూస్ సూర్య: ఆర్గానిక్ ఉత్పత్తుల పట్ల అవగాహన కల్పించడం తో పాటు , క్షేత్ర స్థాయిలో పండించిన పంట దిగుబడి ని ఆహారం గా తీసుకునే అనుభూతిని విద్యార్థులకు కల్పించి రాబోయే తరాన్ని ఆరోగ్యకరమైన తరంగా అభివృద్ధి చేసే సదుద్దేశంతో నిర్మణ్ సంస్థ ముందుకు రావడం స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు . కొడకండ్ల, దేవరుప్పుల, జనగామ, లింగలఘన్పూర్ కేజీబీవీ లలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయనున్న నిర్మణ్ సంస్థ ప్రతినిధులు గురువారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లను ఛాంబర్





లలో మర్యాద పూర్వకం గా కలిశారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఞ మాట్లాడుతూ నిర్మాణ్ సంస్థ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి లభిస్తుందని , మరిన్ని కిచెన్ గార్డెన్స్ తో పాటుగా పర్యావరణ పరిరక్షక ప్రాజెక్టు లతో ముందుకు రావాలని కోరారు. జనగామ వంటి కొత్త జిల్లాకు సంస్థ సేవలు ఎంతగానో అవసరమని, సంస్థ లోని పర్యావరణ పరిరక్షణ శాఖ తో పాటు ఇతర ఉత్పత్తి రంగాల, ఉపాధి అవకాశాల మెరుగుకు తోడ్పడే శాఖల సేవలను విస్తరించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన కిచెన్ గార్డెన్ ల ఏర్పాటు కు గ్రాస్ రూట్ లెవెల్ సహకారాన్ని కేజీబీవీ ప్రధానోపాధ్యాయుల ద్వారా అందేలా చూడాలని జిసిడిఓకు సూచించారు. అలాగే ఏర్పాటు పనులను పరిశీలించాల్సింది గా సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశం లో కలెక్టరేట్ ఏవో మన్సూర్, గౌసియా బేగమ్, సంస్థ ప్రతినిధులు అరుణ్ కుమార్ మేనేజర్ , ఎన్విరాన్మెంట్ ప్రాజెకట్స్ కో ఆర్డినేటర్ నిఖిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు



### ధాన్యం కొనుగోలు ప్రక్రియను

# వేగవంతం చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,మే 22, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్రాలకు వస్తున్న ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేస్తూ వెంట వెంటనే రైస్మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.గురువారంజిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోవడంలో రైతులు ఇబ్బంది పడుతున్నారనే అంశం పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1,22,372 మెట్రిక్ టన్నుల ధాన్యం 25, 923 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.తదుపరి మిల్లుకు కేటాయించే ధాన్యాన్ని త్వరగా దించుకొని సహకరించాలని కోరారు. గన్ని సంచుల విషయంలో ఎలాంటి సమస్యలేదని, తగినంతగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం కొనుగోలు సెంటర్లు 206 కాగా రబీ సీజన్లో 187 సెంటర్లు ప్రారంభించుకోవడం జరిగిందని రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ కొనుగోలు సెంటర్ల లో రైతులు ధాన్యాన్ని తీసుకురావడం జరుగుతున్నదని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 83 మిల్లులకు ట్యాగింగ్ చేయడం జరిగిందని, ట్యాగింగ్ చేసిన మిల్లులకు కొనుగోలు సెంటర్ల నుంచి ధాన్యాన్ని లారీ ట్రాన్స్పోర్ట్ ల ద్వారా చేర్చుటకు 5 ట్రాన్స్పోరటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతము ఒక్కో ట్రాన్స్పోర్ట ర్ 27 లారీల ద్వారా ధాన్యాన్ని మిల్లులకు చేరుస్తున్నారని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వల్ల అదనంగా లారీలను కేటాయించి ట్రాన్స్పోర్ట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిసిఒ నీరజ, డిఎఓ అనురాధ, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్స్ సంధ్యారాణి, డి ఏ ఓ సురేఖ, రైస్ మిల్లర్లు , సంబంధిత శాఖల అధికారులు మిల్లర్లు పాల్గొన్నారు.

### మారుతున్న కాలానికి అనుగుణంగా

### వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

**పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు**




పరకాల, మే 22, మేజర్ న్యూస్ సూర్య: మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యం పెంపొందించు కోవాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. గత మూడు రోజులుగా పరకాల చైతన్య మోడల్ స్కూల్ లో మండల విద్యాశాఖ అధికారి యస్ రమాదేవి అధ్యక్షతన జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మారు తున్న ఆధునిక విద్యా విధానాలను పాటిస్తూ విద్యార్థులకు భోదించాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం,నోటు బుక్స్ తో పాటు అన్ని రకాల సౌకర్యాలను విద్యార్థులకు కల్పిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ విషయాలు ప్రచారం చేసి పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు విధ్యాభోదనలో నూతన మెలకువల పై స్టేట్ రిసోర్స్ పర్సన్ శ్రీధర్, యం.ఆర్.పి లు బిక్షపతి, రామన్న, మోహన్, ఆజాం, బాబు, లత, కీరవాణి తదితరులు శిక్షణ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో

# సత్తా చాటిన విద్యార్థిని

### జిల్లా టాపర్ గా నిలిచిన సౌమ్య

### అభినందించిన పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు



మల్హార్, మే 22 మేజర్ న్యూస్ సూర్య : ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష ఫలితాలు గురువారము వెలుపడ్డాయి ఈ పరీక్ష ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్రావు మండలంలోని కొయ్యూరు విశ్వదీప్తి స్కూల్ విద్యార్థిని చిందం సౌమ్య అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో 904 ర్యాంకు సాధించింది. చిన్ననాటి నుండి సౌమ్య జాతీయ భావం వ్యక్తపరిచేది సౌమ్య ఆసక్తిని గమనించిన ఆమె తల్లిదండ్రులు చిందం భాస్కర్-హాసిని ఆల్ ఇండియా సైనిక స్కూల్స్ ప్రవేశ పరీక్షను వ్రాయించారు. సౌమ్య అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 904 ర్యాంకు సాధించి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు పేరు తీసుకువచ్చింది. సౌమ్యకు జాతీయ స్థాయిలో 904 ర్యాంకు రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మునుముందు ఉన్నత విద్యలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## ఈటెల కు ఘన స్వాగతం పలికిన బిజేపి నేతలు



పరకాల, మే 22, మేజర్ న్యూస్ సూర్య, ఈటెల రాజేందర్ కు గురువారం పరకాల బిజేపి పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజేపి నేతలు ఘన స్వాగతం పలికారు. అమృత భారత్ స్టేషన్ పథకం కింద 25 .41 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధాని నరేంద్ర మోడీ గురువారం వర్చువల్ గా ప్రారంభించనున్న సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ , పరకాల బిజేపి కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు లు పాల్గొని పరకాల మీదు గా కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లుతున్న సందర్భంగా పరకాలలో బిజేపి పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ పి జయంత్ లాల్, కాసగాని రాజ్ కుమార్, ఎర్రం రామన్న, చందుపట్ల రాజేందర్ రెడ్డి, కుక్కల విజ య్ కమార్, సంగా పురుషోత్తం, చిర్ర సారంగపాణి, బాసాని సోమరాజు, ముత్యాల దేవేందర్, కుంటమల్ల గణేష్, ఆకల రాంబాబు, సునీల్, కందుకూరి గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# శ్వేతార్క లో ఘనంగా హనుమాన్ జయంతి

### పంచామృత, మన్యసూక్తభిషేకాలు

వరంగల్ లీగల్: మే 22: మేజర్ న్యూస్ (సూర్య): కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. శ్వేతార్క ఆలయ ప్రాంగణం లో నెలకొన్న శ్రీ యోగ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, అనంతరం మంగళ స్నానం, పంచామృత, మన్యసూక్తభిషేకము, పంచవర్ణాభిషేకము, సహస్రధార, ఏకధారాభిషేకాన్ని విశేషంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి అలంకరణ, సింధూర పూజ, తమలపాకు పూజ, బడమాలన స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం, యాగశాల నందు యోగ ఆంజనేయ స్వామి వారి మూలమంత్ర హవనాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. జయంతి వేడుకలు దేవాలయ ఇంచార్జ్ పుల్యాల అరుణ్ రెడ్డి నిర్వహణలో దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ మంత్రోచ్చారణలో, స్వామివారికి అభిషేక పూజా కైంకర్యాలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వితరణ, అనంతరం అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ, దేవాలయ కార్యకర్తలు గంటా సీనమ్మ, చొక్కారపు శ్రీనివాస్ ,పాక పవన్, రాంప్రసాద్, అనురాధ, నాగరాజ్, దేవాలయ మేనేజర్ లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పిఆర్వో మనీ, గంటా శ్రీనివాసరావు, పద్మ



,వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.





# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని వినియోగించుకోవాలి


### సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




గీసుగొండ మే 23 మేజర్ న్యూస్ (సూర్య): పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో గీసుగోండ,సంగెం మండలాలతో పాటు15,16,17 డివిజన్ల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 74లక్షల 8వేల584 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు.ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు.నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ, రేషన్ కార్డులు పంపిణీ,భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని,పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,ఎంపీడీవో కృష్ణవేణి,లబ్దిదారులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



జనగామ అర్బన్, మే 22, మేజర్ న్యూస్ సూర్య: అకాల వర్షాల నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి టెలి కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో అకాల వర్షాలు, వరి ధాన్యం కొనుగోలు, ఖరీఫ్ సీజన్ సన్నద్ధం అంశాలపై సిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. టెలి కాన్ఫెరెన్స్ కి కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ అకాల వర్షాలు ఇంకా 2, 3 రోజులు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అవసరమైన విత్తనాలు, యూరియా కొరత లేకుండా చూడాలని సూచించారు అనంతరం కలెక్టర్ రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్, సివిల్ సప్లై వైద్య, ఆరోగ్య శాఖ, తహసీల్దార్ లతో వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరో రెండు,మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన జిల్లా కు సంబందించి దాదాపు కొనుగోలు ప్రక్రియ చివరి దశ లో ఉందని ఇంకా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ రాజ్, వైద్య ,ఆరోగ్య శాఖ అప్రమత్తం గా ఉండాలని ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు.


# రాజీవ్ యువ వికాసానికి ఎదురుచూపులు

### సబ్సిడీ రుణాల కోసం 2865 దరఖాస్తులు

### ఇప్పటికే పూర్తయిన సిబిల్ ప్రక్రియ

### ప్రభుత్వం షరతులతో అభ్యర్థుల్లో అయోమయం

### మండలానికి 800 యూనిట్ల కేటాయింపు




భీమదేవరపల్లి, మే 22(మేజర్ న్యూస్ సూర్య):రాజీవ్ యువ వికాసం పథకానికి ఆశావాహులు పెద్ద సంఖ్యలో ఎదురుచూస్తున్నారు. ఈ పథకానికి గాను హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఆశావాహులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు నిమగ్నమయ్యారు. అధికారులు సకాలంలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు పథకాన్ని వర్తింపజేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

### బ్యాంకులపైనే భారం..

రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగ యువత జీవనోపాధికి సబ్సిడీతో కూడిన రుణాన్ని ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో రూ.50 వేల యూనిట్ కు పూర్తిస్థాయి సబ్సిడీ ఇవ్వనుండగా, రూ.4 లక్షల వరకు రుణాలను కేటగిరీని బట్టి 70 శాతం వరకు సబ్సిడీతో రుణాలు అందించనున్నారు. ఇప్పటికే భారీ స్థాయిలో అందిన దరఖాస్తుల పరిశీలన, వడపోత ప్రక్రియ కొనసాగుతుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల అధికారులతో పాటు సంబంధిత బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుంది. అయితే ఈ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా బ్యాంకు అధికారుల గ్యారెంటీ పై ఆధారపడినట్లు తెలుస్తుంది. లబ్ధిదారుడికి యూనిట్ మంజూరు పై బ్యాంకు అధికారులు అంగీకరిస్తేనే సబ్సిడీ రుణం అందనుంది.

### పూర్తయిన సిబిల్ ప్రక్రియ..

మండల పరిధిలోని మూడు బ్యాంకుల్లో (ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్) దరఖాస్తుదారుల సిబిల్ ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. దీంతో అధిక సంఖ్యలో దరఖాస్తులు రిజెక్ట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. పథకానికి సంబంధించి పలువురు మంత్రులు స్పష్టంగా సిబిల్ నిబంధనలు ఉండవని చెప్పినప్పటికీ, దీనిపై అధికారులను వివరణ అడగగా తమకు ఎలాంటి గైడ్ లైన్స్ ప్రభుత్వం నుంచి రాలేదని చెబుతున్న పరిస్థితి నెలకొంది.

### దక్కేది కొందరికే..

భీమదేవరపల్లి మండలంలోని 25 గ్రామాల నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్ ద్వారా 2865 దరఖాస్తులు చేసుకున్నారు. కాని మండలానికి 800 యూనిట్లను మాత్రమే ప్రభుత్వం మంజూరు చేసింది. యూనిట్ల ఎంపిక, దరఖాస్తుదారుల సామర్థ్యం, యూనిట్ ఏర్పాటు చేయగల అవకాశాలు, ఇతర వివరాలను పరిగణలోకి తీసుకున్నాకే బ్యాంకు అధికారులు మంజూరుకు ఆమోదం తెలుపనున్నారు. మండల స్థాయిలో లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యాక జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించనుంది.

### ఆన్ లైన్ దరఖాస్తు కాపీలను 2 రోజుల్లో అందజేయాలి : ఎంపీడీవో వీరేశం



భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న ఆన్లైన్ కాపీలను రెండు రోజుల్లో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందించాలి. మొత్తం దరఖాస్తులు 2865 రాగా, 2442 మాత్రమే కార్యాలయంలో అందించారు. మిగిలిన 423 ఆన్లైన్ కాపీలను 2 రోజుల్లో అందించని ఎడల, వాటిని పరిగణలోనికి తీసుకోము. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ త్వరలో పూర్తి చేస్తాం.



## విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలి

### జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి. విక్రమ్


జనగామ టౌన్, మే 22 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రాథమిక దశ నుండే విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులదే అని జనగాం జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి బి.విక్రమ్ పేర్కొన్నారు. గురువారం నర్మెట్ట మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి. విక్రమ్ పాల్గొని నైతిక విలువలపై ప్రసంగించారు. చదువుతో పాటు ప్రతి విద్యార్థికి నైతిక విలువలను బోదించాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి యం.ఐలయ్య, మండల రిసోర్స్ పర్సన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాషాయమయమైన దక్షిణ ముఖ హనుమాన్ దేవాలయం

### మాల విరమణ కోసం తరలివచ్చిన హనుమాన్ దీక్షాపరులు

### భక్తులతో కిక్కిరిసిన దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయం

### వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



పరకాల, మే 22, మేజర్ న్యూస్ సూర్య: జై శ్రీరామ్... జై హనుమాన్.. నామస్మరణతో పరకాల పట్టణంలోని దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి ఆలయం మార్మోగింది. గురువారం శ్రీ దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా గురువారం తెల్లవారుజాము నుంచే భక్తుల రాక మొదలైంది. ఆంజనేయస్వామికి అభిషేకాలు,ఆకు పూజలు నిర్వహించారు. సామూహికంగా హనుమాన్ చాలీసా పఠనం చేశారు. మాల విరమణ కోసం హనుమాన్ దీక్షాపరులు ఉదయం నుండే బారులు తీరారు.ఆలయ వ్యవస్థాపక ప్రధాన అర్చకులు పరాశరం కిరణ్ కుమారాచార్యులు హనుమాన్ దీక్షా పరులకు మాల విరమణ చేశారు. హనుమాన్ భక్తులు, హనుమాన్ స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దీక్షాపరులు కుటుంబ సభ్యులతో ఆలయంకు వచ్చి పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ వ్యవస్థాపక ప్రధాన అర్చకులు పరాశరం కిరణ్ కుమారాచార్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుమన్ స్వామి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.







## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 22, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా గురువారం వరంగల్ ఎన్ఐటి వద్దకు చేరుకోగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ,పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య లు మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎంపీ, మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎన్ఐటి అతిథి గృహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య లు సమావేశమయ్యారు.

## పుష్కరాలకు వచ్చే భక్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

### భక్తులు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ కాళేశ్వరం మే 22 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే ఐపీఎస్ పేర్కొన్నారు. గురువారం ఎస్పీ పత్రిక ప్రకటన విడుదల చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో రహదారులపై వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమా దాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని , ఓవర్టేక్ చేయొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్పీ కోరారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే వాహనదారుల కోసం ఇప్పటికే వన్ వే విధానం అమలుచేస్తున్నామని, భక్తులు వన్ వే కు సహకరించాలని ఎస్పీ కోరారు. పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ ఇంటికి చేరుకోవాలనేదే పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పుష్కర స్నానాలకు

# తగ్గని భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి..

కాక ఇతర రాష్ట్రాల నుండి ఎత్తున తరలి వచ్చి పుష్కర స్నానాలు ఆచరిస్తున్నారు. పుణ్యస్నానాలు, ప్రత్యేక పూజలు, హారతులతో ఘాట్ల పరిసరాలు భక్తిశ్రద్ధలతో మార్మోగుతున్నాయిభక్తులు స్వామివారి దర్శనార్థం







బారీ క్యూలైన్లలో నిలబడి తమ భక్తిని చాటుకుంటున్నారు. పుష్కర స్నానానికి భద్రతా దళాలు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది సహా వాలంటీర్లు సమర్థంగా సేవలందిస్తున్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో పాటుభక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు అదనపు ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్ నియంత్రణ, నీటి సరఫరా, వైద్య సహాయ కేంద్రాలు, విస్తృతంగా అందుబాటులో తెచ్చారు.పుష్కరాల ముగింపుకు ఇంకా 4 రోజులు సమయం ఉన్నందున భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు. భక్తులు పుష్కరాల్లో పాల్గొనాలని, సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు విజ్ఞప్తి చేశారు.

## స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు



కాళేశ్వరం మే 22 మేజర్ న్యూస్ సూర్య: ఎనిమిదవ రోజు సరస్వతి పుష్కరాల్లో భాగంగా గురువారం హస్తకళల అభి వృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కుటుంబ





సభ్యులు, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు సూర్యానా రాయణ సినీనటుడు అల్లు అర్జున్ తల్లి త్రివేణి సంగమంలో కుటుంబ సభ్యులతో కలిసి పుష్కర స్నానం చేసి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.



## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్‌గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



నర్సంపేట, మే 22, మేజర్ న్యూస్ సూర్య: అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు. గురువారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని , అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జీలుగా విత్తనాలను

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్



తాడ్వాయి మే22 మేజర్ న్యూస్ సూర్య : రానున్న వానాకాలం రబి సీజన్ కు గాను రాయితీ పై జీలుగా విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీలుగ విత్తనాలు కిలోకు మొత్తం ధర 142.50 ప్రభుత్వ రాయితీ రూ 71.25 రైతు వాట 71.25 ఉంటుందని ఎకరానికి 12 కిలోల చొప్పున ఒక బస్తా 30 కిలోలు రెండున్నర ఎకరాలకు సరిపోతుందని వరి, మిర్చి పండించే రైతులు తప్పనిసరిగా ఈ పచ్చి రోట్ట విత్తనాలు తోలకరిలో దుక్కి దున్ని చల్లుకొని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కలియదున్నుకొన్నచో భూమి సారవంతం కావడమే కాక పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు.జీలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ ప్రతితో మండల వ్యవసాయధికారి కార్యాలయం లో సంప్రదించాలని కోరారు.

## చల్లా పరామర్శ..



గీసుగొండ మే23 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ రెడ్డిపాలెం గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు మెట్టు మాధవ రెడ్డి కుటుంబాన్ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.అనంతరం మాధవ రెడ్డి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శిం చిన వారిలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# టిఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

మేజర్ న్యూస్ సూర్య( నర్సంపేట) : వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ పరిధి లోని సర్వాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముదిరాజ్ సంఘం కుల పెద్ద మనిషి 5 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి సదయ్య ఇటీవలే మరణించగా సదయ్య చిత్రపటా నికీ పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిం చిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 2 వ వార్డు కమలాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్తినేని వీరస్వామి తల్లి ముత్తినేని వెంకటమ్మ గారు ఇటీవలే మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పట్టణ బి ఆర్ ఎస్ పట్టణ కార్యదర్శి బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు , బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు ఐదవ వార్డు , మరియు రెండవ వార్డ్ నాయకులు పాల్గొన్నారు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో అత్యధిక లాభాలు

## ఆయిల్ ఫామ్ నర్సరీని తనిఖీ చేసిన డిహెచ్ఎస్ఓ

## రైతులకు న్యాయమైన మొక్కలు అందించాలని ఆదేశం



ములుగు, సూర్య ప్రతినిధి మే 22 (మేజర్ న్యూస్) : ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని, అంతర్ పంటలు సాగు చేసి అధిక ఆదాయం పొందే అవకాశం సాగులో ఉందని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంజీవరావు అన్నారు. మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో కేన్ బయోసైన్స్ వారు నిర్వహిస్తున్న ఆయిల్



ఫామ్ నర్సరీని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పెంచుతున్న మొక్కలు ఎదుగుదలను పరిశీలించడంతోపాటు నాణ్యమైన మొక్కలను రైతులకు అందించాలని నర్సరీ మేనేజర్ హేమంత్ రెడ్డిని ఆదేశించారు. మొక్కల పెరుగుదల, సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులు సక్రమంగా నిర్వహించాలని, ఉద్యానవన అధికారి అనుమతి లేకుండా బయట మొక్కలు అమ్మరాదని సూచించారు. అక్కడినుండి వెంకటాపూర్ గ్రామ శివారులో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న పంట పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ములుగు జిల్లాకు 3 వేల ఎకరాల ఆయిల్ ఫామ్ పంట అదనంగా సాగు చేయాలని సూచించిందని ఈ మేరకు రైతులు ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన పెంచుకొని నూతన సాగు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా రైతులకు ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి జె శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి: మాజీ ఎమ్మెల్యే పెద్ది

మేజర్ న్యూస్ సూర్య( నర్సంపేట ): వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ కల్లాల వద్ద రైతులు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే కళ్లకు నీళ్లు వస్తున్నాయి అని భారీ వర్షం తో కల్లాలు పూర్తిగా జలమయమై 24 గంటలు గడుస్తున్న ఇటువైపు అధికారులు గానీ గెలిచిన ఎమ్మెల్యే గాని రైతులను పరామర్శించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక అటు పాలనపై ఇటు రైతుల ధాన్యం కొనుగోలుపై చిత్తశుద్ధి లేదు అని కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ నాయకులకు కమిషన్ల అడ్డాగా మార్చి రైతులను నిండా ముంచు తున్నారు అని ధ్వజమెత్తారు.తడిసిన మరియు మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేపట్టాలి అని డిమాండ్ చేసారు.వర్షాలు ముందస్తుగా వస్తున్నావని సమాచారం ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో నేడు రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం జూటకాపు మాటలు, బోస్ మాటలకే పరిమితమైందనీ ధాన్యం కొనుగోల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందనీ వడగండ్ల వర్షం అకాల వర్షాలతో ఇప్పటికే 50 శాతం పంట రైతుల నష్టపోయారు అని ప్రభుత్వం అధికార యంత్రాంగం వైఫల్యంతో రైతులు ఆరబోసిన ధాన్యంతో నిండా మునిగారు.420 హామీల్లో తడిసిన ధాన్యం సైతం కొంటామని నేడు చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యంలో బస్తాకు ఐదు కేజీల కోత విధిస్తూ, ఒక క్వింటాకు 10 నుంచి 12 కిలోల ధాన్యాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు,మిల్లర్లు సిండికేట్లుగా మారి రైతుల సొమ్మును కష్టాన్ని పంచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఖానాపురం మండల



వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ ప్రారంభమై నెల రోజులు కావస్తున్న కనీసం 50% ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా అర్థమవుతుంది ఇంతవరకు మండల స్థాయిలో అధికారులు గానీ అధికార పార్టీ నాయకత్వం గానీ స్థానిక ఎమ్మెల్యేగాని తడిసిన ధాన్యాలను పరిశీలించకపోవడం సోషణీయం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు గానీ మయిచేర్ మిషన్లు గాని మౌలిక వసతులను గాని కల్పించకపోవడంతో రైతుల ధాన్యం తడిసి ముద్దయింది ఎలాంటి తరుగు లేకుండా మద్దతు ధరకు తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ మండల క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచ్,లుఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం

### వరి ధాన్యం నాని రైతులు ఆగమాగం

### తేమశాతం చూడకుండానే కొనుగోలు చేయాలి

కాటారం, మే 22, మేజర్ సూర్య న్యూస్: అన్నదాతపై ప్రకృతి పగబట్టింది. గతంలో కొంత వానకు పడిపోగా, బుధవారం, గురువారం కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరబెట్టిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా కాపాడుకోవడానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు పెట్టారు. కాటారం మండలాలలోని వివిధ గ్రామాల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ధాన్యం కుప్పలు తడిసిపోవడంతో, రైతులు తమ పంటను కాపాడుకోవడానికి ప్లాస్టిక్ కవర్లు తార్పల్లి కవర్లు వంటి వాటిని ఉపయోగించి దానిని కప్పి వర్షం నుంచి కాపాడుతున్నారు.వాతావరణం మేఘావృతమై గాలులు వీస్తుండడంతో ... రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ధాన్యం రాశుల మీద టార్పాలిన్ కప్పిన. గాలి వస్తే





ఎక్కడ లేచిపోతాయని, ధాన్యం ఎక్కడ తడిసిపోతుందన్న భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడ పట్టాలు లేకపోవడంతో రైతులు ధాన్యాన్ని తడవకుండా కాపాడలేక పోతున్నారు. అకాల వర్షం వల్ల కల్లాల్లో ఆరపెట్టిన ధాన్యం తడిసిపోవడంతో దాన్యం నాణ్యత తగ్గి నష్టం వాటిల్లుతుంది. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని కోరారు. అకాల వర్షం వల్ల రైతులు ఆరుగాలం కష్టం వృధాగా పోతుంది. దీంతో వారు ఆందోళన చెందుతున్నారు. రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. తూకాలకు సిద్ధం చేసిన ధాన్యం తడిసిపోవడంతో రైతులు తల్లాడిపోయారు. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు ధాన్యం తడుస్తుందో అన్న ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నారు. తేమశాతం చూడకుండానే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు స్పందించి రైతులు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని,తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా తీసుకోవాలని మండల రైతులు డిమాండ్ చేశారు.

# ఆపరేషన్ కగారును నిలిపివేయాలి

### నంబాల కేశవరావు ఎన్కౌంటర్

### న్యాయమూర్తులచే విచారణ జరిపించాలి

### ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్

వర్ధన్నపేట మే 22 మేజర్ న్యూస్ సూర్య: ఛత్తీస్గఢ్ ఎన్కౌంటర్ లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో సహా 27 మంది మావోయిస్టులు మరణించిన ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులచే న్యాయ విచారణ జరిపించి వెంటనే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని. రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వల్లందాస్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మావోయిస్టు అగ్ర నేతలను అరెస్టు చేయకుండా చంపివేయడం ప్రజాస్వామ్య విలువలను ప్రశ్నార్థంగా చేస్తుందని అన్నారు. మావోయిస్టులు వామపక్ష భావజాలాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ చేపట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టు కేంద్ర కమిటీ 55 రోజులుగా కాల్పుల విరమణ శాంతి చర్చలు చేయాలని శాంతి చర్చల కమిటీ అనేక పార్టీలు సంస్థలు ప్రజలు గొంతు ఎత్తి ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం వరుసగా దాడులు చేస్తూ ప్రజా నాయకులను చంపడం మానవత్వానికి శాంతికి తీవ్రమైన విఘాతం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టు పార్టీ నుండి ఆరు లేఖలు ఒక ఇంటర్వ్యూ ద్వారా శాంతి చర్చలకు వస్తామని 2004 నాటి శాంతి చర్చలు కావాలంటూ నిజాయితీగా శాంతికి కట్టుబడ్డామని ఆయుధ విసర్జన శాంతి చర్చల ఎజెండలో చర్చిద్దామని ప్రభుత్వాలు పదేపదే ప్రకటించే జనజీవన స్రవంతిలో కలిసే విషయం సైతం



తమ కేంద్ర కమిటీ చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని దానికి అనుకూలంగా రెండు మూడు నెలలు కాల్పుల విరమణ ప్రకటించామని కేంద్ర ప్రభుత్వానికి నిజాయితీగా విజ్ఞప్తి చేసినారు. శాంతి చర్చల ప్రతిపాదనలోని నిజాయితీ సమాజం గమనించింది కానీ కేంద్ర ప్రభుత్వానికి అర్థమైనప్పటికీ వరుసగా నిర్మూలన దాడులు చేయడం రాజ్యాంగ వ్యతిరేకమైనది కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలపై స్పందించకుండా చంపడమే మార్గం విధానాన్ని ప్రజలు ఆదివాసులు ప్రజాస్వాయవాదులు మేధావులు అన్ని పార్టీలు ప్రజా సంఘాలు ఆలోచించి ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన ఉందని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదములు

### తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బోట్ల సుమతి

జనగామ టౌన్, మే 22, మేజర్ న్యూస్ సూర్య: సీఎం రేవంత్ రెడ్డి వికలాంగుల ఆత్మబంధువు వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి అన్నారు. గత ప్రభుత్వంలో వికలాంగులను సకలాంగులు పెళ్లి చేసుకుంటే ఒక్క రూపాయి కూడా రాకపోయే ఎన్నోన్నో ఉద్యమాలు చేశామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనసుతో వికలాంగుల బాధలను అర్థం



చేసుకొని కళ్యాణ లక్ష్మి తో పాటు వివాహ ప్రోత్సాహం ఉండాలి అనిపించింది వికలాంగుల బాధలు అర్థం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మహిళ శిశు సంక్షేమ శాఖ సీతక్క, వికలాంగుల చైర్మన్ వీరన్న కు తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బోట్ల సుమతి వికలాంగుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.



## ఇంటర్మీడియట్ బాలికల గురుకులం కళాశాల ఎత్తివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ

కాటారం, మే 22, మేజర్ సూర్య న్యూస్: కాటారం సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో ఇంటర్మీడియట్ బాలికల గురుకుల కళాశాల ఎత్తివేయాలనే నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు స్వరం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటారం మండల కేంద్రంలోని బాలికల కళాశాలలో ఎంతోమంది పేద వర్గాలకు విద్య అందుతుందని, ప్రభుత్వం ఇటీవల గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలల 11 కాలేజీలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటన ద్వారా ఈ ప్రాంత పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే ఈ ప్రాంత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకొని ఎత్తివేత వెనక్కి తీసుకునేలా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కాటారం సబ్ డివిజన్ ప్రాంతంలో గురుకుల బాలికల కళాశాల ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఈ గురుకులాలను కొనసాగించాలని పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత ముందుకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ కమిటీ సభ్యులు సాగర్ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా కృష్ణ



గణపురం మే 22 మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ గణపురం గ్రామ శాఖ అధ్యక్షునిగా ఓరుగంటి కృష్ణ గౌడ్ గురువారం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మామిళ్ల మల్లేష్ యాదవ్. పసునూటి శంకర్ ప్రధాన కార్యదర్శి జానీసహాయ కార్యదర్శి మోటం,రాజేష్ కోశాధికారి నాయకపు రఘుపతి ప్రచార కార్యదర్శి నారగాని మోహన్ కార్యవర్గ సభ్యులు రొంటాల సాంబయ్య రామగిరి సంపత్ దూడపాక శ్రీనివాస్ చిలుమోజు రాజులుఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. ఎండి చోటే మియా. దూడపాక శంకర్.. బోనాల రాజమౌళి.కట్కూరి శ్రీనివాస్. నారగాని దేవేందర్ గౌడ్ మోటపోతుల శివ శంకర్ గౌడ్. వడ్లకొండ నారాయణ. అరుముల్లా ఎల్ల స్వామి ఇమ్మడి వెంకటేశ్వర్లు. రేగురి లక్ష్మారెడ్డి. బాల్య కుమార్. దూడపాక దుర్గయ్య.నేరెళ్ల రాజు. పోశాల మహేష్. ఎస్ కే సైదులు. మౌల తదితరులు పాల్గొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## హనుమాన్ దేవాలయానికి ఎల్ఈడి లైట్ల బహూకరణ



గణపురం మే 22 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి గురువారం ఎల్ఈడీ లైట్లను బహూకరించారు. మండల కేంద్రానికి చెందిన గాజర్ల చింటూ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఈ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు చింటూ గౌడ్ కు ఆలయం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

## మండలంలోని హనుమాన్ దేవాలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

టేకుమట్ల మే 22 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంతో పాటు మండలంలోని బోర్నపల్లి, గర్మిళ్లపల్లి, దుబ్యాల, అంకుషాపూర్, రామకృష్ణాపూర్ (టి ) రాఘవ రెడ్డి పేట తో పాటు పలు గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా రామాలయాల్లో, హనుమాన్ దేవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని దేవాలయాల్లో హనుమాన్ నామస్మరణ, శ్రీరామనామస్మరణ తో ఆలయాలు మారు మ్రోగాయి, ఈ సందర్భంగా మండల కేంద్రంలో నీ శ్రీ భక్తాంజనేయ దేవాలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి రాజయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోర్నపల్లి అభయాంజనేయ దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, భక్తాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు.







## కనిపర్తి గ్రామ కాంగ్రెస్ కమిటీ

# నూతన కార్యవర్గం ఎన్నిక



రేగొండ,మే 22,మేజర్ న్యూస్ (సూర్య) : రేగొండ మండలం కనిపర్తి గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గంతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల కమిటీలను గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం ఎన్నుకున్నట్లు కనపర్తి ఎంపీటీసీ పరిధి ఇంఛార్జ్ బోయిన వినోద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శ్రీపతి మల్లయ్య,ఉపాధ్యక్షుడిగా రమేష్,భరత్,ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా కర్ణాకర్ ను ఎన్నుకున్నట్లు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేసే విధంగా చొరవ చూపాలని కోరారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో భూపాలపల్లి మరింతగా అభివృద్ధి చెందుతున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంకుషాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా అల్లం ఓదేలు



టేకుమట్ల మే 22 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా అల్లం ఓదెలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంపీటీసీ పరిధి ఇన్చార్జులు కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి తెలిపారు. అంకుషాపూర్ గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులుగా ఐరెడ్డి భూమిరెడ్డి, అధ్యక్షులుగా అల్లం ఓదేలు, ఉపాధ్యక్షులు నాన్న వేణి రాజు, ప్రధాన కార్యదర్శి నందికొండ దేవేందర్ రెడ్డి, కార్యదర్శి సాద మధునయ్య, కోశాధికారి ఆవుల రవీందర్, సహాయ కార్యదర్శులు గుర్రపు కుమారస్వామి, అంతనగిరి రమేష్, ప్రచార కార్యదర్శిలు బండారి శంకరయ్య, తిప్పిరెడ్డి మహేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారులు గుర్రపు మొగిలి, గోస్కుల గట్టయ్య, కార్యవర్గ సభ్యులు నేతుల ఓదెలు,అల్లం సతీష్, గిరవేన చంద్రమౌళి, గుర్రపు సదానందం, చీకటి రాజ్ కుమార్, నాన వేణ రవీందర్, మేకల దేవేందర్,ముత్యాల రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బలోపతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించడం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని, గ్రామ కమిటీల పునర్నిర్మారం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, డిసిసి అధ్యక్షులు ఐతా ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం నూతన కమిటీలు వేయడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెలకు ఘన స్వాగతం పలికిన భాజపా శ్రేణులు



రేగొండ,మే 22,మేజర్ న్యూస్ (సూర్య) : మల్కాజిగిరి భాజపా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాలకు వెళ్లే క్రమం గురువారం రేగొండ వద్ద భాజపా శ్రేణులు మండలాద్యక్షుడు బండి శ్రీనివాస్ ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపన్న,జిల్లా అధ్యక్షులు ఏడునుతుల నిశిధర్ రెడ్డి,పార్లమెంట్ కొ కన్వీనర్ ప్రసాద్ రావు ,బిజెపి గోరికొత్తపల్లి మండల అధ్యక్షులు సుధానబోయిన విష్ణు, సత్తనపెల్లి శ్రీధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు దయ్యాల కిరణ్, గుర్రం రమేష్, ఎల్లవుల రాజు, బింగి శ్రీనివాస్, సర్వు కుమారస్వామి, రాజకుమార్ ,విక్రమ్, సంతోష్ నరహరి రాకేష్, శివకృష్ణ, సతీష్, దేవేందర్, పెండల రాజు,వాకిటి రాజు, లకిడే రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గుండె... చెరువయ్యింది

**భారీ వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో నిలిచిన నీరు**

**పెద్ద ఎత్తున తడిసిన ధాన్యం బస్తాలు**

**మొలకలు వస్తున్న ధాన్యం రాశులు**

**లారీలు రాక కాంటాలు కాక రైతుల ఇబ్బందులు**

**వందలాది లారీల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నే**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం రూరల్, మే 22 మేజర్ న్యూస్: భారీ వర్షాలతో రైతుల గుండెలు చెరువయ్యాయి. గురువారం కురిసిన భారీ వర్షంతో రైతులకు తీరని నష్టం వాటిల్లింది కాంటాలు కాక లారీలు రాక కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న దాన్యం ధాన్యం బస్తాలు భారీ వర్షానికి తడిసి ముద్దయ్యాయి. గడిచిన 15 రోజులుగా ప్రతిరోజు వర్షం కురుస్తుండడంతో వందలాది లారీల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాన్యం కాంటాలు తరలింపు విషయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం రైతులకు శాపంగా మారింది. ప్రస్తుత ఇబ్బందికర పరిస్థితుల పై అధికారులకు సమాచారం ఇచ్చిన ఎవరు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాలు కాంటావేసిన లారీ లేకపోవడం వల్ల వర్షానికి తడిసిపోయాయని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి కాకపోవడంతో రైతులు పడిగాపులు కాస్తున్నారు. గడిచిన 15 రోజులుగా రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నా ఇటు ప్రజాప్రతినిధులు గాని అధికార యంత్రాంగం గాని పట్టించుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.









# కాంగ్రెస్ ప్రభుత్వంలోని గ్రామాల అభివృద్ధి

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి, మే 22(మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్వి ని రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మొరిపిరాల గ్రామంలో సిసి రోడ్డు పనులను,సురక్షిత మంచినీటి వాటర్ ప్లాంట్ ను కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి తో కలసి ప్రారంభించారు.అనంతరం శివరాంపురం గ్రామంలో శ్రీ దుర్గామాత ఉత్సవాలలో పాల్గొని దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశ్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కట్టు బడి ఉన్నామని అన్నారు.సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టామని అన్నారు గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి యొక్క పరిష్కారం కోసం తన యొక్క కృషి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్





అధ్యక్షుడు జాటో హమ్యా నాయక్ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, మండల నాయకులు కృష్ణమాచార్యులు, కుందూరు గోపాల్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్,పెండ్లి మహేందర్ రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి కుందూరు జయపాల్ రెడ్డి , మందటి సుదర్శన్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, గారే బిక్షపతి, అయిత సాంబయ్య, మహిళా నాయకురాలు వనజారాణి, మునిత తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి పాటు మీది భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







పాలకుర్తి మే 22 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో గల చారిత్రక, పురాతన ఆలయమైన శ్రీ పాటిమీది ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు దేవాలయాన్ని పూలతో అలంకరించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు గంగు రఘు శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకము, సింధూర లేపనం, సహస్రనామార్చన మరియు మన్యుసూక్త హెూమం నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. హనుమాన్ దీక్షాదారులు ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు పయనమయ్యారు ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి, ఆకుల నాగరాజు,గజ్జి సంతోష్ కుమార్,లాకావత్ నరహరి, తిరుపతి, రాజేందర్, వెంకన్న, నవీన్, సైదులు, రవీందర్, దేవేందర్, భక్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిఆలయంలో పోటెత్తిన భక్తులు మున్నూరు కాపుసంఘం ఆధ్వర్యంలోమహా అన్న ప్రసాద వితరణ





నెల్లికుదురు మే 22 మేజర్ న్యూస్(సూర్య) అంజనిపుత్ర పవనసుత రామ , రామభక్త ఆంజనేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గురువారం మండల కేంద్రంలోని పాటి మీద హనుమంతుని గడ్డ వద్ద ఆంజనేయ స్వామి ఆలయంలోవేద పండితులు వెలకుచి చంద్ర ప్రకాష్ వేద మంత్రోచ్ఛరణతో స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించి, మున్నూరు కాపు సంఘం రైతుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రైతులుకమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి.. ఎంఈఓ జంగా రూపా రాణి..



కేసముద్రం, మే 22 ,మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును గణనీయంగా పెంచాలని ఇనుగుర్తి మండల విద్యాశాఖ అధికారి జంగా రూపా రాణి అన్నారు.వేసవి సెలవుల్లో కేసముద్రం స్టేషన్ లోని జడ్పీ హైస్కూల్లో ఇనుగుర్తి మండల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం మూడవరోజు కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రూపా రాణి మాట్లాడుతూ... పాఠశాలల్లో విద్యార్థులు నమోదును పెంచి ఈ శిక్షణలో మీరు నేర్చుకున్న అభ్యసన సామర్థ్యాలను విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరంలో అందించి ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నడిపించే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రాబోయే బడిబాట కార్యక్రమంలో ఇనుగుర్తి మండలంలో ఉన్న గ్రామాల్లోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఎంఈఓ రూపా రాణి కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు సూరం భాస్కర్ రెడ్డి, బోనగిరి రాములు,ఎన్నం భాస్కర్,వట్నాల సత్యనారాయణ,మేకల సురేష్ నాయుడు, వెలమల భాస్కరరావు, అశోక్,గనె యాదగిరి,కృష్ణ పాల్గొన్నారు

## శ్వేతర్కా లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కాజిపేట మే 22 మేజర్ న్యూస్ (సూర్య) సపరివార సమేత స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ యోగ ఆంజనేయ స్వామి వారు విశేష పూజలు అందుకున్నారు. తొలుత సుప్రభాత సేవ అనంతరం మంగళ స్నానం పంచామృత అభిషేకము మన్యసూక్తభిషేకము పంచవర్ణాభిషేకము సహస్రధార ఏకధారాభిషేకము నిర్వహించగా అనంతరం స్వామివారికి అలంకరణ, సింధూర పూజ, తమలపాకు పూజ, బడమాలన స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం నిర్వహించడం జరిగింది. యాగశాల నందు యోగ ఆంజనేయ స్వామి వారి మూలమంత్ర హవనాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం దేవాలయ ఇంచార్జ్ పుల్యాల అరుణ్ రెడ్డి నిర్వహించగా, దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ మంత్రోచ్ఛారణ నడుమ ఈ యొక్క అభిషేక పూజా కైంకర్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. భక్తులందరికీ స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ, అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు గంటా సీనమ్మ, చొక్కారపు శ్రీనివాస్, పాక పవన్, రాంప్రసాద్, అనురాధ, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. దేవాలయ సిబ్బంది మేనేజర్



లక్క రవి, అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుధీర్, పి పిఆర్వో మనీ, గంటా శ్రీనివాసరావు, పద్మ, వజ్రమ్మ, తదితరులు పాల్గొన్నారు అని, దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ తెలిపారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



పెద్దవంగర, మే 22, (సూర్య న్యూస్)పెద్దవంగరం మండలంలోని పోచారం గ్రామం బద్రు తండాకు చెందిన బానోత్ సోమాని నాయక్-దేవిలి దంపతుల ద్వితీయ పుత్రుడు యువజన నాయకుడు అశోక్-వినోద నూతన దంపతుల వివాహ మహోత్సవ రిసెప్షన్ కు నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వల్లపు సంతోష్ కుమార్ , ధరావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మర్యాదపూర్వకంగా ఎంపీ ఈటెల ను కలిసిన బిజెపి మండల నాయకులు





శాయంపేట, మే 22, మేజర్ న్యూస్ సూర్య : ప్రధానమంత్రి మోడీ వర్చువల్ గా ప్రారంభించిన వరంగల్ రైల్వే స్టేషన్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొని కాళేశ్వరం లోని సరస్వతీ పుష్కరాలకు గురువారం వెళ్తున్న ఎంపీ ఈటెల రాజేందర్ ను శాయంపేటలోని మాందారి పేట వద్ద బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలుకుతూ పూలగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయరాకుల మొగిలి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కనుగుల నాగరాజు, శాయంపేట మాజీ ఉపసర్పంచ్ కోడెపాక స్వరూప, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువర్ మోర్చా జిల్లా కార్యదర్శి లడె శివ, నాయకులు గంగుల రమణారెడ్డి, మోత్కూరి సత్యనారాయణ, మామిడి విజయ్, భూతం తిరుపతి, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, కొప్పుల గ్రామ పెద్దమ్మ తల్లి గుడి చైర్మన్ మూడేళ్ల పైడి, దేవుడి పైడి, తేనేటి రామకృష్ణ, కుక్కల మహేష్, రమేష్, పోలు మహేందర్, నిమ్మల రాజకుమార్, ఎర్ర రాకేష్ రెడ్డి, బాసని నవీన్, కన్నెబోయిన రమేష్, మంద మధు, బత్తుల రాజేష్, చెక్క దినేష్, వెంకటేష్, మూడేళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి మెట్ల దిమ్మె ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి మే 22 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో గల వీరనారి చాకలి ఐలమ్మ గారి విగ్రహానికి మెట్ల దిమ్మె నిర్మాణ పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్వి రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన గొప్ప మహిళ, సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఈ సాహసవంతురాలికి నివాళులర్పిస్తూ ఏర్పాటైన విగ్రహం వద్ద, ప్రజలకు సౌకర్యంగా చేరుకునేలా మెట్ల దిమ్మె నిర్మించడం ద్వారా అభివృద్ధి చర్యలు ముందుకు సాగుతున్నాయని ఆమె అన్నారు.ఐలమ్మ గారి త్యాగాలు నిలిపేలా వీటి ద్వారా కొత్త తరం తెలుసుకునేలా చర్యలు తీసుకుంటున్నమని ఆమె తెలిపారు.ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి అభివృద్ధి పనులు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి," అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి,ఐలమ్మ వారసులు చిట్యాల శ్వేత సంపత్,పార్టీ సీనియర్ నాయకులు పులి గణేష్, ఎర్రబెల్లి రాఘవరావు,మాజీ ఎంపీపీ లు కారుపోతుల శ్రీనివాస్, గద్దం యాకసోమయ్య, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,ఎండీ మదర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, ఎండి నజీర్, గాదెపాక భాస్కర్, ఎడవల్లి సోంమల్లయ్య, ఎండి సలీం, గుండ్ల వెంకన్న,మామిండ్ల యాకయ్య, ముత్తారం పార్టీ అధ్యక్షుడు భాస్కర్, గాదెపాక ఎల్లయ్య, ఎడవెల్లి దండయ్య, అనుముల అంజిరావు, పన్నీర్ వెంకన్న,గొట్టిముక్కల సుధాకర్ రెడ్డి, నెమురుగోమ్ముల శ్రీనివాసరావు, కమ్మ గాని శోభన్ బాబు, గాదెపాక నాగయ్య,స్థానిక ప్రజలు,పార్టీ కార్యకర్తలు,హాజరై విజయవంతం చేశారు.

# హామీలకు కోదువ లేదు-అమలుకు దిక్కులేని హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం...





## పాకాల యేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి...

## సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

గార్ల, మే 22 మేజర్ న్యూస్ (సూర్య):- గార్ల మండల పరిధిలో రాంపురం పరిసర ప్రాంతంలోని పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సుమారుగా రు.20 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి త్వరితగతిన నిర్మాణ పనులు ప్రారంభించాలని మాజీ జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ గురువారం గార్ల మండల కేంద్రంలో అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పాకాల యేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మూడు దశాబ్దాలుగా నాయకులు ఇస్తున్న హామీలు నీటిపై రాతలు గానే మారుతున్నాయని అన్నారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మిస్తే రాంపురం,మద్దివంచ గ్రామపంచాయతీల ప్రజలతో పాటు డోర్నకల్, మహబూబాబాద్,కురవి మండలాల ప్రజలకు శాశ్వతంగా రహదారి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బారాస ప్రభుత్వం హామీలకు, శిలాఫలకాలకే పరిమితమై ప్రజలను మోసం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక వర్గ పార్టీల నేతలు ఎన్నికల ముందు హామీలు ఇచ్చి తరువాత ఈ ప్రాంతం వైపు చూసే పరిస్థితి కూడా లేదని అన్నారు. పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి పాలకులు నిర్లక్ష్యం చేయడమే కాకుండా, ఈ ప్రాంతాన్ని ఓట్ల ప్రాతిపదికన మాత్రమే చూస్తున్నారని తెలిపారు. సమస్య పట్ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, సోమ,మంగళ వారాలలో గార్ల నుండి ప్రతినిధి బృందం గా హైదరాబాద్ వచ్చి కలిస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్, రావూరి వెంకటరామయ్య, హథిరాం, విమల్ కుమార్ జైన్, వెంకన్న, పానుగంటి రాధాకృష్ణ, గిన్నారపు మురళి తారక రామారావు, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి...







## తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి.. సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో...

కేసముద్రం, మే 22, మేజర్ న్యూస్ (సూర్య): అకాల వర్షంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం, సీపీఎం కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని కల్వల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి కేసముద్రం నుండి మహబూబాబాద్ వైపుకు వెళ్లే ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బాల యాకూబ్ రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి, గోడిశాల వెంకన్న మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా ఉన్న అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులకు ఖాళీ సంచులు ఇవ్వాలని, ధాన్యం కాంటాలు చేయించాలని,తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులు, గోదాములకు ఎగుమతి చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల, అకాల వర్షం తో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కొనుగోలు కేంద్రానికి రావాలని, ధాన్యం నింపడానికి బస్తాలు ఇచ్చి, తరుగు తీయకుండా, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా కాంటాలు పెట్టించి తక్షణమే గోదాములు,మిల్లులకు ఎగుమతి చేయించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజు పోలీసు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ ఎర్రయ్యకు ఫోన్ చేసి దాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు పిలిపించారు. ఈ సందర్భంగా డిటి ఎర్రయ్య రైతులందరికీ 5 వేల బస్తాలు తక్షణమే ఇస్తామని, కాంటాలు అయిన బస్తాలు లారీలు పెట్టి గోదాములకు తరలిస్తామని,మిగతా ధాన్యం కూడా త్వరగా కాంటాలు పెట్టిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు నీరుటి జలంధర్, సహాయ కార్యదర్శి చందా వెంకన్న, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు,తాడబోయినశ్రీశైలం, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు, సుంకరి వెంకన్న, కొడకండ్ల సత్తిరెడ్డి,ఒంటెల వెంకట్ రెడ్డి,నలమాస శ్రీను,మేక వెంకన్న,మేక శ్రీను, కుదురుపాక నాగేశ్వర్ రావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## మెట్టుగుట్టపై హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు



కాజీపేట మే 22 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ మహా నగరంలో దక్షిణ కాశీగా ప్రసిద్దిగాంచిన మెట్టుగుట్ట పై గల శ్రీ సీతారామచంద్ర స్వామి మరియు స్వయంభూ శ్రీ మెట్టురామలింగేశ్వర స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి పంచామృత నవరసాభిషేకం, చందన లేపనం, నాగవల్లి (తమలపాకు) పూజ నిర్వహించబడినది. తదుపరి మధ్యాహ్నం హనుమాన్ మాల ధారణ భక్తులకి అన్నప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి, తదుపరి స్వామి వారికి వడ మాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించినారు. ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి కే. శేషుభారతి ఆధ్వర్యంలో అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష్ శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ గార్లచే నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగు మందుల అమ్మకాలు జరపాలి సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్



గూడూరు మే 22 మేజర్ న్యూస్ (సూర్య):రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల అమ్మకాలు జరపాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ అన్నారు, గురువారం రోజున మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అధ్యక్షతన ఫర్టిలైజర్ యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ ఫర్టిలైజర్ యజమానులతో మాట్లాడుతూ ఫర్టిలైజర్ యజమానులు తమ షాపు అనుమతి పత్రాలు అన్ని కూడా అందరికి కనిపించేవిధం గా గోడకు తగిలించాలని ప్రతి షాప్ లో నల్ల బోర్డ్ తప్పనిసరిగా వ్రాయాలి యూరియా ఇతర ఎరువులు వివరాలు ధరలు స్పష్టంగా వ్రాయాలని స్టాక్ నిల్వ పుస్తకాలు ప్రతి రోజు వ్రాయాలని ప్రతి రైతుకు తప్పనిసరిగా నగదు బిల్ తప్పక ఇవ్వాలని పి ఓ ఎస్ లో నే రసాయనిక ఎరువులు విక్రయాలు జరపాలనిరసాయనిక ఎరువులకు రైతులు కాకుండా వేరే వ్యక్తి వచ్చిన ఎడల ఇద్దరివి (రైతు వచ్చిన వ్యక్తి) ఆధార్ సంఖ్య నమోదు చేసి ఎరువులు విక్రయాలు జరపవలెను పి ఓ ఎస్ గోడౌన్ లో ఉన్న నిల్వలు సరిపోవాలని పిసి లేదా ఓ ఫామ్స్ ఉన్న కంపనీ మందులు మాత్రమే విక్రయాలు జరపాలనిప్రతి నెల ఒకటవ తేదీన మీ క్రయవిక్రయాలను వ్రాత పూర్వకంగా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని బిల్లులో రైతు సంతకాలు తీసుకోవాలని పిసి లేదా ఓ ఫార్మ్ ఉన్న ఎడల వెంటనే చల్లన్ చెల్లించి నమోదు చేసుకోవాలని మార్పులు చేర్పులు నమోదు చేసేటప్పుడు తప్పని సరిగా మండల వ్యవసాయ అధికారి చే సంబంధిత పత్రలను ధ్రువీకరించుకున్న తర్వాతనే తర్వాతనే అంతర్జాలంలో నమోదు చేయాలని మీరు ఏదయినా దరఖాస్తు చేసేటప్పుడు మీ యొక్క లెటర్ హెడ్ పైన వ్రాసి ఇవ్వాలని.ప్రతి నెలా మీ సీడ్ క్రయ విక్రయాలు 5 వ తేదీ లోపల ఫామ్ డి లో తప్పనిసరిగా పూరించాలన ఎమ్మార్పీ ధరలకు మాత్రమే నాణ్యమైన ఎరువులు విత్తనాలు విక్రయాలు జరపాలని షాపు యజమానులకు సూచించారు ఈ కార్యక్రమంలో, మండల సాంకేతిక వ్యవసాయ అధికారి రాజు, ఏఈఓ లు, మండలంలోని డీలర్ షాపుల యజమానులు పాల్గున్నారు.

## ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ



మహబూబాబాద్ మే 22 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లాలో పనిచేస్తున్న అన్ని సబ్జెక్ట్ ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు స్థానిక టి జి ఎం ఎస్, జెడ్ పి హెచ్ ఎస్ (బాలికల)జి హెచ్ ఎస్,ఏకశిర యాంజిల్స్ పాఠశాలలలో నిర్వహించబడుతున్నవి. మూడవ రోజు శిక్షణ కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు, వరంగల్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ హై పరిశీలించారు.ప్రధానోపాధ్యాయులు పాఠశాలలు నిర్వహణ చేయడంలో మెలకువలు,నూతన పద్ధతుల గురించి రాష్ట్ర ఆర్ పి దామోదర్ రెడ్డి ప్రధానోపాధ్యాయుల కు అవగాహన కలుగ చేశారు. ఇంగ్లీష్,సోషల్ స్టడీస్ లలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు విషయ బోధనలో ఐ సి టి టూల్స్,ఐ ఎఫ్ బి లను ఉపయోగించుకొనే పద్ధతుల గురించి డాక్టర్.కోలా రవికుమార్ వివరించారు. ఫిజిక్స్ ఉపాధ్యాయులకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు డాక్టర్. నాగవాణి లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ గురించి వివరించారు. జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శిక్షణ లో నేర్చుకున్న అంశాలు 25-26 విద్యా సంవత్సరం ప్రారంభం నుండి పాఠశాలలలో పాటిస్తూ తల్లి, తండ్రుల ఆశలకు అనుగుణంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, కోఆర్డినేటర్స్ అజాద్, సంతోష్ పూర్ణచ్చందర్, సతీష్ పాల్గొన్నారు.

### సబ్సిడీ పై అందుబాటులో జిలుగు విత్తనాలు
### - మరిపెడ ఏడిఏ విజయ్ చంద్ర
### - రైతుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### - మరిపెడ ఏవో వీరా సింగ్



మరిపెడ,మే 22,మేజర్ న్యూస్(సూర్య):సబ్సిడీ పై జిలుగు,జనములు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మరిపెడ ఏడిఏ విజయ్ చంద్ర అన్నారు.గురువారం అగ్రోస్ రైతు సేవా కేంద్రం- 2 షాప్ లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వాన కాలం 2025 సీజన్ కు జిలుగు,జనములు విత్తనాలు మండలంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం-2 లో పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు.జిలుగు విత్తనాలు 30 కిలోల ప్యాకెట్లు 2137.50 పైసలు,జనములు 40 కిలోల ప్యాకెట్ ధర 2510 రైతు వాటాగా చెల్లించి విత్తనాలు తీసుకోవాలన్నారు.ఒక బస్తా 30 కిలోలు రెండున్నరే ఎకరాలకు సరిపోతుందన్నారు.వరి, మిర్చి పండించే రైతులు తప్పనిసరిగా ఈ పచ్చి రొట్ట విత్తనాలు తొలకరిలో దూకి దున్నుకొని చల్లుకోవాలి అన్నారు.దీని 45 రోజుల తర్వాత పూత దశలో భూమిలో కల్వెయోచ్చు అన్నారు.దీంతో భూమి సారవంతం కావడమే కాక పంట దిగుబడి పెరుగుతాయని జిలుగు, జనములు విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం ఆధార్ కార్డుతో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి,నరేష్,బాలకృష్ణ, తదితరులు ఉన్నారు

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి....






### ఇండ్ల కేటాయింపులో అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి...
### గౌని ఐలయ్య,మండల వెంకన్న

మహబూబాబాద్ మే 22మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ పథకాలలో పారదర్శకతను, ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుందని,ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో జరుగుతున్న అవినీతి,అవకతవకలను అరికట్టాలని కోరుతూ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, పార్టీ నాయకత్వం కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ రేవంత రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగాన్ని నామినల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా చేసే ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలన్నారు. ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత,ఏకపక్ష విధానాలకు స్వస్తి పలకాలని,ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలన్నారు. పదేళ్ళ టిఆరెస్ పాలన అవినీతి,అక్రమాలతో సాగిందని, తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీయిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పేదలందరికీ ఇందిరమ్మ యిండ్లు యిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్ధిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రులు ప్రకటిస్తున్నారని అన్నారు.ఈధర్నాలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి, ఆశ్రిత పక్షపాతం చోటు చేసు కొంటున్నాయని అన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేక రావటం, కోర్టుకూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్ధతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగాజీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకుండా ఇష్టాను సారంగా, ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా అవకాశం యివ్వకుండా ఇన్ చార్జ్ మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలని నిబంధన పెట్టిందని,ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వ పథకంగా కాకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా అమలు చేసుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకొంటున్నదని విమర్శించారు.ఈధర్నాలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ,జడ సత్యనారాయణ,హలావత్ లింగ్యా, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్,గుగులోత్ సక్రు,బట్టు చైతన్య,గజ్జి లింగన్న, తిరుపతమ్మ,యాకన్న,నేతకాని రాకేశ్,మాదంశెట్టి నాగేశ్వరరావు,బోనగిరి మధు, సామ పాపయ్య, పర్వత కోటేష్, తెలబోయిన లక్ష్మయ్య, ఎండి జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## పాత వస్తువుల బహిరంగ వేలం



మహబూబాబాద్ మే 22 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆర్ఐ స్టోర్స్, ఆర్ఏ మెకానికల్ విభాగం వద్ద ఖరాబైన, పనికిరాని పాత వాహన భాగాలు, ఇతర పరికరాల బహిరంగ వేలం నిర్వహించబడనని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ బహిరంగ వేలంలోవాహన విడి భాగాలు (స్పేర్ పార్ట్స్),ట్యూబులతో కూడిన టైర్లు,బ్యాటరీలు,వాడిన ఇంజిన్ ఆయిల్,ఖాళీ ఆయిల్ డబ్బాలు,సిపియులు, యుపిఎస్ లు, మానిటర్లు, ప్రింటర్లు, కీబోర్డులు, ట్యాబ్‌లు,జనరేటర్స్, ఈ-వేస్టేజ్,డ్రాగన్ లైట్లు,టెంటేజ్ వస్తువులు,టేబుళ్లు, కుర్చీలు, అల్మారాలు, రాక్ లు, ఇతర ఫర్నిచర్ మొదలగు వస్తువులు వేలంలో ఉంచబడతాయని తెలిపారు.వేలం 26 మే 2025రోజున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. ఇతరవివరాల కోసం ౦91 99639 66516, 9912286084 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.ఈ వేలంలో పాల్గొనదలచిన, ఆసక్తి గల వ్యక్తులు, ఫర్మ్‌లు, స్క్రాప్ డీలర్లు, సంబంధిత సంస్థలు సమయానికి హాజరుకావలసిందిగా కోరారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





కాజీపేట మే 22 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట పట్టణం లోని జూబ్లీ మార్కెట్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ జయంతి పర్వదిన సందర్భంగా ఉదయం 6 గంటలకు పూర్ణాహుతి ఏడు గంటలకి మూలవిరాట్ దక్షిణముఖ అభయాంజనేయ స్వామి వారికి 108 లీటర్ల ఆవుపాల తో అభిషేకము, సింధూర విలేఖనము, అలంకరణ, ఆకు పూజ, వడమాల, లక్ష పుష్పార్చన, తమలపాకులచే అభిషేకము ఘనంగా కార్యక్రమానికి ఆంజనేయస్వామి దీక్ష తీసుకున్న భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి వీచేసిన హనుమాన్ మాలలు వేసిన స్వాములకు, పాల్గొన్న భక్తులకు, కార్యకర్తలకు హనుమాన్ జనరల్ స్టోర్స్ మరియు పూజా మొబైల్ స్టోర్స్ వారు సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దాస్యం అభినవ భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బయ్యారంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..





### -ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి.

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య మే 22.బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హనుమన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి హనుమాన్ చాలీషా,అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజల అనంతరం భక్తులందరూ జగ్గుతండా, బయ్యారం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.కోదండ రామస్వామి ఫంక్షన్ హాలులో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వెళ్తున్న క్రమంలో మార్గ మధ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యానని అన్నారు.మంత్రి నీ కలిసిన స్థానిక రైతులు బయ్యారం పెద్ద చెరువు అభివృద్ధి చేయాలని కోరారు.అతి త్వరలోనే బయ్యారం పెద్ద చెరువును సందర్శిస్తానని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,వేల్పుల శ్రీనివాస్,తిరుమల చంద్రారెడ్డి,చెరుకుపల్లి నాగమణి,వెంకటపతి,బానోతు రాము,లక్ష్మి,రమేష్,నాగరాజు,పగడాల శ్రీనివాస్,పోతుగంటి సుమన్, చెరుకుపల్లి నరసయ్య,బరిగల ఉపేందర్,రవి,వై.యస్, కొల్లా వెంకటేశ్వర్లు,పుసులూరి మాధవరావు, చల్లగుల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం...



### గ్రామాల మాజీ ప్రథమ పౌరుల కు మరణమే శరణ్యమా మాజీ సర్పంచ్ ల బిల్లులు చెల్లించకుండా ఎస్ డీఎఫ్ నిధులు విడుదల చేయడం సిగ్గుచేటు నడి కూడ గ్రామం మాజీ సర్పంచ్ రవీందర్ రావు.

నడి కూడ మే 22 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలను ప్రథమ పదంలో ముందుకు తీసుకువెళ్లిన గ్రామాల మాజీ ప్రథమ పౌరులకు మరణమే శరణ్యమా గ్రామాలలో చేసిన అభివృద్ధి పనుల నిధులు చెల్లించమని ధర్నాలు రాస్తారోకోలు జిల్లా అధికారులకు రాష్ట్ర అధికారులకు ప్రజా పాలన ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసిన మాజీ ప్రథమ పౌరుల అభివృద్ధి పనుల నిధులు విడుదల చేయక నిన్న కాక మొన్న వచ్చినా కాంగ్రెస్ లీడర్లు చేసిన పనులకు ఎస్డిఎఫ్ నిధులు విడుదల చేయడం సిగ్గుచేటుగా ఉందని నడి కూడ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12, 769 గ్రామపంచాయతీ లకు ఎస్ ఎఫ్ సి. ఎఫ్ ఎఫ్ సి. నిధులు విడుదల చేసి గ్రామాల మాజీ ప్రథమ పౌరులను అండగా నిలవలిసిన ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల మాజీ సర్పంచ్ లపై కక్ష సాధింపుతో నిధులు విడుదల చేయడం లేదు అంటూ ఇదెక్కడి రాక్షస ఆనందం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు చేశామంటూ రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసి ధర్నాలు నిరసనలు వ్యక్తం చేస్తున్న




కనుకరించని రాక్షస ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని పదవి కాలం ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అప్పులు కుప్పలుగా పెరుగుతున్నాయి తప్ప చేసిన పనుల నిధులు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో మాజీ ప్రధాని పౌరులు చేసిన అభివృద్ధి పనుల నిధులు వెంటనే విడుదల చేసి వారి కుటుంబాల ల్లో వెలుగులు నింపాలని లేకుండే మాజీ ప్రథమ పౌరుల ఆత్మహత్యలు వేల సంఖ్యలో అయితాయని ఆ పాపం ఆ ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వమే పోసుకుంటుందని ఆ పాపం ఊరికే పోదు అని రాబోయే స్థానిక సంస్థలలో ఎదురుదెబ్బ తాకుతుందని అన్నారు.

## భక్తి శ్రద్ధల తో హనుమాన్ జయంతి వేడుకలు..



జనగామ టౌన్ , మే 22, మేజర్ న్యూస్ సూర్యజనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. హనుమంతుడికి పూలు, పండ్ల తో పాటు తమలపాకులపై జైశ్రీరామ్ జై జై శ్రీ సీతారామరాజు అని రాసినా మాల స్వామివారికి భక్తులు వేయడం జరిగింది. జై హనుమాన్ జై శ్రీరామ అని స్వామి వారి నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం. హనుమాన్ పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు ఇవ్వడం జరిగింది. అయ్యగారు గంగు సాంబమూర్తి భక్తులు ధర్మపురి శ్రీనివాస్, కాచం నర్సింగరావు,చుంచు శ్రీకాంత్, శ్రీ ఆదిత్య విగ్నేష్ పటేల్, చారి, రామిని అనురాధ శ్రీవల్లి భక్తులు పాల్గొన్నారు.

### విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



దేవరుప్పుల మే 22 మేజర్ న్యూస్ (సూర్య):ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం దేవరుప్పుల మండల కేంద్రంలోని పడమటి తాళ్లల్ల ఏరియా పరిధిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ఈదునూరి లవకుశ రెడ్డికి చెందిన పాడి గేదె రోజు మాదిరిగానే ఉదయం 8:00 గంటల సమయంలో మేతకు వెళ్లగా గ్రామ శివారు పడమటి తాళ్లల్ల గల పంట పొలాల్లో విద్యుత్ స్తంభానికి ఉన్న సపోర్టు తీగకు తగిలి మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. పాడి గేదె విలువ రూ.1లక్ష 20 వేల వరకు వుంటుందని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు.

### ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పరకాల రూరల్ మే 22 మేజర్ న్యూస్ సూర్య : పరకాల మండలం మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఆలయ చైర్మన్ అంబీర్ మహేందర్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండే ఆలయ ప్రధాన అర్చకులు కాటూరి జగన్నాథచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం కాల్చి భక్తిశ్రద్ధలతో పారాయణం చేయడం జరిగింది. అనంతరం మాలాధారణ ధరించిన భక్తు లు సుమారు 500 మంది భక్తులకు మాల విరమణ చేయడం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మావోయిస్టులను హత్య చేయడం దుర్మార్గం....

### సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి...
### ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి....



మహబూబాబాద్ మే 22 మేజర్ న్యూస్ (సూర్య)మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 30కి పైగా మావోయిస్టులను హత్య చేయడం దుర్మార్గమని,నారాయణపూర్ ఎన్ కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలనీ,ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలుపుదల చేసి చత్తీస్ గడ్ లో శాంతి నెలకొల్పాలనీమహబూబాబాద్ ధర్నాలో వక్తల డిమాండ్ చేశారు.గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో భారత ప్రభుత్వం "ఆపరేషన్ కగార్" పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందని, బుధవారం ఉదయం నుండి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 25 మందికి పైగా మృతి చెందారని, శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరినా స్పందించకుండా చత్తీస్ గడ్ ఆదివాసీ ప్రాంతంలో మోడీ ప్రభుత్వం నరమేదాన్ని సాగిస్తున్నదని వామపక్ష పార్టీల నేతలు అన్నారు. నంబాళ్ళ కేశవరావుతో సహా 30మంది హత్యను నిరసిస్తూ గురువారం మహబూబాబాద్ అంబేద్కర్ సెంటర్ లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ధర్నా నుద్దేసించి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ప్రసంగిస్తూ ఆపరేషన్ కగార్ ని ఆపివేయాలనీ, మేధావులు, ప్రజాస్వామిక వాదులు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా కూడా నరేంద్రమోడీ, అమిత్ షాల బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, పైగా నరమేధాన్ని తీవ్రతరం చేసిందని, రోజూ ఈ దేశ పౌరులను హత్యలు చేస్తూ పోతుందని అన్నారు. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అడవి సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిందని,ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి, బలగాలను వెనక్కి రప్పించాలని,ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పాకిస్థాన్ పై ప్రకటించిన ఆపరేషన్ సింధూర్ యుద్ధాన్ని అమెరికా ట్రంప్ ఆదేశాల మేరకు నాలుగు రోజుల్లోనే విరమించిన మోడీ ప్రభుత్వం పార్టీలు ప్రజాస్వామిక వాదులు కోరుతున్నా ఆపరేషన్ కగార్ ను ఆపడం లేదన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో వున్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టటానికి 2005 నుండి104 ఒప్పందాలు చేసుకొన్నా ఆదివాసీల ప్రతిఘటనతో అమలు కావటం లేదని అందుకే ఆదివాసీలను,వారికి మద్దతుగా వున్న మావోయిస్టులను అంతం చేసి అటవీ సంపదను కట్టబెట్ట చూస్తున్నారన్నారు.ఆపరేషన్ కగార్ కేవలం మావోయిస్టులపై ప్రకటించిన యుద్ధం కాదని, ఈదేశ సంపదను కొల్లగొట్టే యుద్ధమమని దీనిని దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలని వారు కోరారు. బూటకపు ఎన్కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులకు నివాళులర్పించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలూ, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు సమ్మెట రాజమౌళి, హేమా నాయక్,దుడ్డెల రామ్మూర్తి, ఉపేందర్,మాస్ లైన్ జిల్లా నాయకులు బిల్లకంటి సూర్యనారాయణ, ముంజంపల్లి వీరన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర, జిల్లా నాయకులు బందారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ,జడ సత్యనారాయణ,హలావత్ లింగ్యా, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్,గుగులోత్ సక్రు,బట్టు చైతన్య,గజ్జి లింగన్న తిరుపతమ్మ,యాకన్న, నేతకాని రాకేశ్,మాదంశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించండి...



### కల్వల, తాళ్లపూసపల్లి, కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి..

మహబూబాబాద్ మే 22 మేజర్ న్యూస్ (సూర్య)జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.గురువారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం, కల్వల, తాళ్లపూస పల్లి గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని కల్వల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, రైతులు అప్రమత్తంగా ఉన్నారని, ఈ కేంద్రంలో కేవలం 500 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, రెండు రోజుల్లోగా పూర్తిగా అట్టి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు.ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి రవాణా సంబంధిత విషయాలపై ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సంబంధిత సిబ్బంది, హమాలీలు రవాణా తదితర సదుపాయాలపై కలెక్టర్ నిరంతరం టెలికాన్ఫరెన్సులు, సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూన్నారని తెలిపారు.జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి, ఏఎంసి చైర్మన్ సంజీవరెడ్డి, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,డి ఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, స్థానిక తహసీల్దార్ లు కలిసి రైతులతో మాట్లాడారు.

అప్పటికప్పుడే సంబంధిత లారీ కాంట్రాక్టర్స్ రైస్ మిల్లర్స్ తో టెలిఫోన్లో మాట్లాడి తగు సూచనలు జారీ చేసి హమాలీలతో మాట్లాడి సమస్య పరిష్కరించారు.రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ కు గాని, స్థానిక తహసీల్దారులకు గాని, కేంద్రాల నిర్వాహకులకు గాని తెలియపరచాలని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం రవాణా పై ఉందని సూచించారు.గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ముందస్తు ప్రణాళికలతోజిల్లాలో ఇప్పటికే 90 శాతం దాన్యం కొనుగోళ్లు పూర్తి చేసినట్లు వారం రోజుల లోపు మిగతా లక్ష్యాలను పూర్తి చేయుటకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు.

## అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఏసీపీ

భీమదేవరపల్లి, మే 22(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర, ముల్కనూర్ పోలీస్ స్టేషన్లను ఖాజీపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి బుధవారం అర్ధరాత్రి సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో పలు రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో జరిగే నేరాల వివరాలు, సిబ్బంది పనితీరును స్టేషన్ అధికారిని ఏసీపీ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ లు సాయిబాబు,

